తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం

20 డిసెంబర్ 2024

పేజీలు : 08

Follow :




# క్రమశిక్షణతో కూడిన క్రీడాస్ఫూర్తిని చాటాలి

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి పోటీలు : జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్



పాల్వంచ, డిసెంబర్ 19 (జనంసాక్షి) : విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకుంటూ క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని చాటాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో 10 వ రాష్ట్రస్థాయి క్రీడపోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్, జ్యోతిబాపూలే తదితర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం త్రివర్ణ పతాకం, సంక్షేమ గురుకులాల పతాకం, ఒలంపిక్ పతాకాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్, గురుకులాల జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్, జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి లు ఆవిష్కరించారు. అనంతరం స్టేట్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచకగా క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు. స్పోర్ట్స్ మీట్ ఓవరాల్ ఇంచార్జ్ సట్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ కె వాసుల ఆధ్వర్యంలో కొనసాగిన విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్ విన్యాసాలు వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అంతర్జాతీయ, జాతీయస్థాయి లో ప్రతిభ చూపి తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడంలో సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషి ఇతరులకు ఆదర్శనీయమన్నారు. సంక్షేమ గురుకులాల్లో విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ అంతర్జాతీయ వేదికల మీద ప్రతిభ చూపడం వీరి కృషికి నిదర్శనం అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చురుకుదనం కలుగుతుందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో పండగ వాతావరణంలా పాల్వంచ బాలుర గురుకులం ఆవరణ తయారు కావడానికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్కలకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. అదేవిధంగా పాల్వంచ ఆర్ట్ టీచర్ ఎం సుభాష్

మిగతా 2లో..



# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి
- సిబ్బంది సమయపాలన పాటించాలి
- పి.ఏ.పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

పి.ఏ.పల్లి,డిసెంబర్ 19 (జనంసాక్షి) పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ఆస్పత్రి సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ,నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎల్లప్పుడూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సలహాలు,సూచనలు ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో పసవాల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పి.హెచ్.సి పరిధిలో జరిగిన ప్రసవాల గురించి లబ్ధిదారుల తో మాట్లాడారు. ఇంకా మెరుగైన సేవలను అందించేలా కృషి చేయాలని ఆమె తెలిపారు.ఆసుపత్రి పూర్తిస్థాయి లో నడుపడానికి అవసరమైన సిబ్బందిని నియమిస్తామని తెలియచేశారు. ఆస్పత్రి చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని రోగులకు మంచినీటి వసతి,కాల కృత్యాలు తీర్చుకోవడానికి వసతులు కల్పించాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట డాక్టర్ బి.యుగంధర్,నర్సింగ్ ఆఫీసర్ పి.జ్యోతి,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఫార్మసిస్ట్ లతీఫ్,స్టాఫ్ నర్స్, తదితర సిబ్బంది ఉన్నారు.రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఘనంగా శంకుస్థాపన.. పనులు ప్రారంభం మాత్రం శూన్యం

- మాటలు కోటలు... చేతలు గడప దాటని వైనం
- ఈ రోడ్లకు మోక్షం ఎప్పుడు.. పాలకులారా ఇటు చూడండి.. ప్రజల కష్టాలు
- శివన్నగూడ నుండి నామపురం - శివన్నగూడెం నుండి అంతంపేట రోడ్డు ఘోర పరిస్థితి
- ప్రమాదాలకు కారణమవుతున్న ఈ రోడ్డు.. ఆటో డ్రైవర్ల చిరు ప్రయత్నం





**మర్రిగూడ, డిసెంబర్ 19,( జనంసాక్షి):** ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు... పాలకులారా ఇటు చూడండి ప్రజల కష్టాలు... సరిగ్గా 8 నెలల క్రితం శివన్నగూడెం నుండి నామపురం వరకు, శివన్నగూడ నుండి అంతంపేట వరకు రోడ్డు పనులకు ఘనంగా శంకుస్థాపన చేశారు కానీ ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభం కాలేదు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎన్నో ప్రమాదాలకు కారణమవుతున్న నిత్యం నరకమనుభవిస్తున్న ప్రజలకు ఈ సమస్య నుండి విముక్తి లేదా ప్రజలు తమ అభిమాన నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు ఈఅవమానమేంది.... ఎనిమిది నెలల నుండి ఎందుకు రోడ్డు పనులు ప్రారంభం కావట్లేదు పాలకులకు తెలియదా ప్రజల కష్టాలు తెలిసి మౌనం ఎందుకు..... అంటే నిర్లక్ష్యమా ప్రజల గురించి ఏమనుకుంటు న్నారు మీరు ఆడింది ఆట పాడింది పాటన.. రాజకీయాలు పక్కన పెట్టి రోడ్డు సమస్య గురించి ఆలోచించి వెంటనే పనులను ప్రారంభించాలని ప్రజల ఆకాంక్ష, ఈ దారిన వెళ్లే ఆటో డ్రైవర్లు చిరు ప్రయత్నంగా రోడ్డుపై ఉన్న గుంతలలో మట్టి వేస్తున్నారు.శంకుస్థాపన చేశారు, నాటినుండి ఈనాడు వరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు మొదలు కాలేదు, గ్రామస్తులు పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయింది, ఈ రోడ్డు మార్గంలో

మిగతా 2లో..



# అర్ధరాత్రి వేళ 'ఆపరేషన్ చబుత్ర'

## ఆకతాయిల ఆటకట్టించిన దేవరకొండ పోలీసులు

దేవరకొండ, డిసెంబర్ 19(జనం సాక్షి) దేవరకొండ పట్టణ పోలీసులు సీఐ నరసింహులు ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్ర నర్వహించి ఆకతాయిల ఆట కట్టించారు.బుధవారం అర్ధరాత్రి వేళ పకడ్బందీగా ఆపరేషన్ చబుత్రను చేపట్టారు.ఆపరేషన్ చబుత్ర పేరున చేపట్టిన ఆపరేషన్ లో అర్ధరాత్రిళ్లు ఆరుబయట అరుగుల మీద కూర్చొని బాతాకానీలు కొడుతున్న ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు.50 మందిని

మిగతా 2లో..



## క్రమశిక్షణతో కూడిన క్రీడాస్ఫూర్తిని చాటాలి

ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఆర్ట్ గ్యాలరీ, ఫోటో గ్యాలరీ అందరిని ఆలోచింపజేసింది. మూడురోజుల పాటు అండర్ 14, అండర్ 17, అండర్ 19 విభాగాల్లో అథ్లెటిక్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్, చదరంగం, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో పాల్వంచ తహసీల్దార్ జి వివేక్, ఎంపీడీవో బి నారాయణ, మల్టీ జోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, భద్రాద్రి జోన్ జోనల్ అధికారి కొప్పుల స్వరూప రాణి, 3వ జోన్ జోనల్ ఆఫీసర్ కె. ప్రత్యూష ,స్థానిక పాల్వంచ గురుకుల ప్రిన్సిపల్ పి.వి.ఎన్. పాపారావు,సీనియర్ ప్రిన్సిపల్స్ డా. కన్నెకంటి వెంకటేశ్వర్లు , ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి ,సీనియర్ ప్రిన్సిపల్స్ ఎస్పీ రాజు, నాగేశ్వరరావు, ఎం స్వరూప, తుమ్మల విజయదుర్గ, చావ జ్యోతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

భద్రాచలం డిసెంబర్ 19 (జనం సాక్షి):
భద్రాచలం ఆర్టీసీ డిపో లో శుక్రవారం ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను తెలపాలని ఆర్టీసీ డిఎం తిరుపతిరావు గురువారం ఓ ప్రకటనలోతెలిపారు. ఆర్టీసీ సమస్యల పై మాట్లాడదలచిన వారు ఫోన్ నెంబర్ 9959225960 ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు ఫోన్ చేసి తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని డిఎం కోరారు.

## క్రీడాకారులను అభినందించిన జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్

భద్రాచలం, డిసెంబర్ 19 (జనం సాక్షి): సీఎం కప్ 2024 లో భాగంగా ఈ నెల16వ తేదీన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో నిర్వహించిన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరందరామిరెడ్డి అభినందించారు. గురువారం కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కళాశాలలోని మైదానంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి క్రీడాకారులకు పతకాలు అందజేశారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు హైదరాబాదులో నిర్వహించే సీఎం కప్ 20 24 లో స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో ఆడటానికి ఎంపిక అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్), సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.





## అర్ధరాత్రి వేళ 'ఆపరేషన్ చబుత్ర'

యువతులను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. 30 బైకులు స్వాధీనం చేసుకున్నారు. 8 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసారు.ఈ సందర్భంగా సిఐ నరసింహులు మాట్లాడుతూ అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై,తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ,గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని హెచ్చరించారు. అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాల్లో ముఖ్యంగా మైనర్లు, 30 సంవత్సరాల లోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచి వారిని సత్ మార్గంలో నడిపించాలని తల్లిదండ్రులను కోరారు.

## ఘనంగా శంకుస్థాపన.. పనులు ప్రారంభం మాత్రం శూన్యం



నిత్యం వందలాది మంది ప్రయాణిస్తూ ఉంటారు, ఇందుర్తి, మేటి చందాపురం, కొట్టాల, నామాపురం గ్రామాల గుండా వయా మునుగోడు, నల్లగొండ వరకు ప్రజలు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు, అంతంపేట నుండి చౌటుప్పల్ వరకు ఈ రోడ్డు వెంబడి నిత్యం వందలాదిమంది ప్రయాణిస్తూ ఉంటారురోడ్డు పాడవడంతో రాత్రి వేళలో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు, ఈ రహదారి గుండా వెళ్లాలంటే వాహనదారులు భయపడుతున్నారు, ప్రమాదాలతో పాటు వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి, ఏమాత్రం ఏమరపాటుగా నడిపిన ఆసుపత్రి పాలు కావాల్సిందే ఏదైనా అత్యవసర పరిస్థితులలో వెళ్లాలంటే చాలా ఇబ్బంది కరంగా ఉంది, వృద్ధులు బాలింతలు రోడ్లు వెళ్లాలంటే భయపడుతున్నారు, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ రోడ్లను తక్షణమే నిర్మించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు,





## ఎదురెదురు గా ఢీకొన్న ద్విచక్ర వాహనాలు

### ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

జూలూరుపాడు డిసెంబర్ 19 జనంసాక్షి
మండల పరిధిలోని సూరారం గ్రామానికి వెళ్లే రహదారిపై గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు కాగా ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ కు చెందిన బబ్లు అనే వరి కోత మిషన్ డ్రైవర్ పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై జూలూరుపాడు వెళ్లి సూరారం గ్రామానికి తిరిగి వస్తుండగా, ఒరిస్సా కు చెందిన వలస కూలీలు లోబో, నర్సింగులు సూరారం గ్రామానికి చెందిన రైతు ఇంటి వద్ద నుండి కూలీలకు భోజనాలు తీసుకొని ద్విచక్ర వాహనంపై వెళు తున్నారు. ఈ క్రమంలో సూరారం రోడ్ లోని కంకర మిల్లు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో వరి కోత మిషన్ డ్రైవర్ బబ్లు,లోబో ఇరువురికి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. నర్సింగ్ స్వల్ప గాయాల య్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు 108 కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘ టన స్థలాన్ని చేరుకొని స్థానికులు సహాయంతో 108 వాహనంలో క్షతగాత్రులను కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించాలి

### పోలీసుల అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ములకలపల్లి, డిసెంబర్ 19 జనంసాక్షి:
గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి అనుమతిని నిరాకరించడం పట్ల కార్మికులు ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గ్రామపంచాయతీ కార్మికులను ధర్నాలో పాల్గొనకుండా అనేకమంది గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టులు చేసి నిర్బంధించారని కేసులు నమోదు చేశారని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కార్మికుల పై పెట్టిన అక్రమ కేసులను బేసరత్తుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమాలను పోలీసుల బెదిరింపుల తో అణిచివేయాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్బంధాలకు, బెదిరింపులకు కార్మికులు భయపడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కారంపూడి సాయి రత్న, కోశాధికారి వరాక రుక్మధరావు, మేకల రమేష్, సత్యనారాయణ, కొర్సా వెంకటేశ్, కుంజా నాగేష్, కడియం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఓసి టు లో డంపర్ బోల్తాపడి కార్మికుడీ దుర్మరణం

**-ఏడు నెలల్లో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉండగా ఈ ప్రమాదం..**

**-డంపింగ్ కుంగటం వల్ల ప్రమాదం జరిగిందా? లేక వాహన లోపమా?**

**-నివాళులర్పించిన కార్మిక సంఘాలు అధికారులు**

మణుగూరు, డిసెంబర్ 19 జనం సాక్షి): మణుగూరు ఓసి 2 డంపర్ పల్టీకొట్టి ఆపరేటర్ ఘోర ప్రమాదంలో దుర్మరణం చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలోకెళ్తే బోగ్గును డంపర్ లో తీసుకుని వెళ్ళి, డంపింగ్ యార్డ్ వద్ద అన్ లోడింగ్ చేసే క్రమంలో డంపర్ ఒక్క సారిగా పల్టీ కొట్టడంతో అపరేటర్ మూన్ చంద్ (60) డంపర్ అద్దాలు పగలడంతో రాయి మీద పడిపోయాడు.తలకు బలమైన గాయాలు అవడంతో ,సింగరేణి అధికారులు గమనించి ,వెంటనే చికిత్స కోసం సింగరేణి ఆస్పత్రికి తరలించారు. ఈ నేపధ్యంలో వైద్యం అందిస్తుండగానే డంప్ ఆపరేటర్ మూన్ చంద్ మృతి చెందాడు.ఇటీవల బదిలీ పై కొత్తగూడెం నుంచి మణుగూరు కు అప్ డౌన్ చేస్తున్నాడు. మృతుడు మూన్ చంద్ ఇంకా ఏడు నెలల్లో పదవీ విరమణ చేయవలసి ఉండగా, ఈ ప్రమాదం లో మృతి చెందడం విషాదం. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు వై రాంగోపాల్, మేకల ఈశ్వర్, ఐఎన్టియుసి నాయకులు త్యాగరాజన్, టి బి జి కేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్ సింగరేణి అధికారులు నివాళులర్పించారు.









**కార్మికులకు అండగా ఏఐటియుసి:**
మూల్ చంద్ కుటుంబ సభ్యులకు వై రామ్ గోపాల్ ధైర్యం చెప్తూ. మూల్ చంద్ సంఘటన చాలా బాధ కరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కంపెనీ నుంచి రావాల్సిన ఎక్స్ గ్రేషియసుమారుగా రూ. 80 లక్షల వరకు. కంపెనీ తరుఫునా వస్తుందనీ వివరించారు. అదే విధంగా బ్యాంక్ నుంచి కొంత అమౌంట్ వస్తుంది అన్ని చెప్పారు. దీంతో పాటు ఉద్యోగ భద్రత కూడా కల్పిస్తుందని తెలిపారు.కార్మికుల పక్షనా ఏఐటీయూసీ ఎప్పటికి ఉంటుందని కార్మికులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదనీ అన్నారు.



## తుంగతుర్తి మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం..

తుంగతుర్తి డిసెంబర్ 18 (జనం సాక్షి)
రాజ్యాంగం కల్పించిన టువంటి చట్టసభలో ఉంటూ డాక్టర్ అంబేద్కర్ పై హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యల కు నిరసనగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమిషా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హెూం మంత్రి అమిత్ షా పై చర్యలు తీసుకొని పదవి నుండి భర్తలకు చేయాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు మాట్లాడుతూ అమిత్ షా గారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి, కేంద్ర హెూమ్ శాఖ మంత్రి దళిత సామాజిక వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పి,వారి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించినటువంటి చట్టసభలో ఉంటూ అంబేద్కర్ గారి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటునీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు బొంకూరి రంజిత్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండగడుపుల నవీన్, సింగిల్ విండో డైరెక్టర్ యాకన్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబోయిన అజయ్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, బత్తుల జలంధర్, అక్కినపల్లి రాములు, బొంకూరి నాగయ్య, బొంకూరి రవి, మరికంటి అశోక్, బొంకూరి వెంకన్న, చింతకుంట్ల విటల్,దంతాలపల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి :బోడ స్వామి



చిట్యాల డిసెంబర్ 19(జనం సాక్షి)
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే వాక్యాల చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెనక్కి తీసుకొని పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలి అని నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి డిమాండ్ చేశారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన హెూం శాఖ మంత్రిగా రాజీనామా చేసి మరొకసారి ఇలాంటి వ్యాఖ్యలు పునరావృత్తం అయితే ఎస్సీ డిపార్ట్మెంట్ ఊరుకునే పరిస్థితిలో లేదు అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పెరిక హరిప్రసాద్ టౌన్ సెక్రటరీ వేటపాక విజయ్ జిల్లా ట్రెజరీ మేడి శ్రీను జిల్లా సెక్రెటరీ బాకీ శివ నాయకులు కుడతాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి లబ్ధిదారు భూక్య లక్ష్మి

బూర్గంపహాడ్ డిసెంబర్ 19 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక భాస్కర్ నగర్ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు భూక్య లక్ష్మి అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు అందించాలని అన్నారు. తనకు ఇదివరకే కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇల్లు ఉందని, తనకు మంజూరు చేసే ఇంటి విషయమై వేరే ఎవరైనా నిరుపేదలను చూసి ఇవ్వగలరని కోరారు. పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సారపాక గ్రామం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సర్వే పరివేక్షణలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు భూక్య లక్ష్మీ తనకు తాను స్వతంత్రంగా వచ్చి తనకు ఇల్లు ఉంది కాబట్టి నిజంగా అర్హులైన నిరుపేదలకు ఇల్లు అందేలా చూడాలని కోరటం చాలా అభినందనీయమని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మిగతా ఇల్లు ఉన్నవారు కూడా ముందుకు వచ్చి సర్వే నిర్వహిస్తున్న అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, బాదావత్ నాగరాజు, దుగ్గెంపూడి జ్యోతి, గ్రామస్తులు భానోత్ సాలి, భూక్య నరసింహారావు, భానోత్ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి: జాంబవ వారసులం



ఖమ్మం టౌన్,డిసెంబర్ 19(జనం సాక్షి):
పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని జాంబవవారసులం ఖమ్మం ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గారు ప్రసాదించిన హక్కుల ద్వారా రాజకీయాల్లోకి ఆ పైగా అధికారంలోకి వచ్చి, మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ గారినే చులకన చేసి మాట్లాడుతూ తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దుతున్నారని, ఈ వ్యాఖ్యలతో మోడీ దళితుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని కపట నాటకాలు ఆడుతూనే, తన సహచర మంత్రులతో, మనువాద వ్యక్తులతో ఇటువంటి విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.దీనినిబట్టి భారత రాజ్యాంగం పట్ల,దళితుల పట్ల బీజేపీ పార్టీకి,ఆ పార్టీ నేతలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా హెూం శాఖ పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు, లేనియెడల దశలవారిగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మరికంటి కన్నారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు, దళిత బహుజన నాయకుడు జక్కుల రాజేష్, పెనుగూరి కోటేశ్వరరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ యాప్స్ ప్రజలు, యువత మోసపోవద్దు

### - సైబర్ క్రైం సీఐ జితేందర్



బూర్గంపహాడ్ డిసెంబర్ 19 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:– ఆన్లైన్స్ యాప్స్ ప్రజలు, యువత మోసపోవద్దని కొత్తగూడెం సైబర్ క్రైమ్ సీఐ జితేందర్ అన్నారు. గురువారం బూర్గంపహాడ్ మండల యువత, ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఆన్లైన్లో పలు యాప్లలో పెట్టుబడులు పెడుతూ డబుల్ వస్తుందనే మోసం, మాయలో పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఆన్లైన్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయని, ఇటీవల కాలంలో భద్రాచలంలో కొన్ని చిట్ఫండ్ కంపెనీలు బ్రాంచీలు కలిగిన వారే చేతులెత్తేసి మోసం చేసిన పరిస్థితి ఉందన్నారు. ఆన్లైన్ యాప్స్ డబ్బులు పెట్టిందని, ఆ యాప్ ద్వారా సైబర్ మోసాలు చాలా జరుగుతున్నాయన్నారు. ఆన్లైన్ మోసాలపై ఇప్పటికే ప్రజలు, యువతకు అవగాహన సైతం కల్పిస్తున్నా మోసపోతూనే ఉన్నారన్నారు. ఆన్లైన్ యాప్ల ద్వారా మండలంలో చాలా మంది మోసపోయారని తమకు ఇప్పటికే ఫిర్యాదులు వచ్చాయని గుర్తుచేశారు. మండలంలో యువత, ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, యాప్లలో డబ్బులు పెట్టుబడి పెట్టి మోసపోవద్దని సూచించారు.

## సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### - శతాబ్దిలో అడుగు పెడుతున్న సిపిఐ



బూర్గంపహాడ్ డిసెంబర్ 19 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఐ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పినపాక నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26వ తారీఖున 100 వ సంవత్సరమునకు అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ శాఖలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అరుణ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపు నిచ్చారు. ఈనెల 28వ తేదీన మణుగూరులో జరిగే సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులు, ప్రజాప్రతి నిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు అలవాల సీతారామిరెడ్డి, సిద్ధారపు సుబ్బారెడ్డి, సాంబయ్య గూడెం మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, ఏఐటీయూసీ ఐటిసి పిఎస్ పి డి అధ్యక్షులు ఎండి సాజిద్, అఖిలభారత యువజన సమైక్య జిల్లా నాయకులు షేక్ జహూర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయాలు..

బూర్గంపహాడ్ డిసెంబర్ 19 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక 33/11 కేవీ సబ్ స్టేషన్లో లో నూతన 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటులో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్వల్ప విద్యుత్ అంతరాయాలతో కూడిన విద్యుత్ సరఫరా ఉంటుందని ట్రాన్స్కో ఏఈ గుర్రం ఉపేందర్ గురువారం తెలిపారు. సారపాక సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

## డేర్ కళాశాలలో ప్రారంభమైన ఎన్ సీ సీ శిక్షణ తరగతులు



ఖమ్మం రూరల్, డిసెంబర్ 19:(జనం సాక్షి )
మండలంలోని స్థానిక సత్యనారాయణ పురం దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డేర్ కళాశాలకు (ఎన్ సీసీ ) కల్నల్ ఎస్.కె భద్ర కమాండింగ్ ఆఫీసర్ 11(టి) బెటాలియన్, ఎన్ సీ సీ ఖమ్మం విభాగం కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ తరగతులు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ సీ సీ విభాగం నందు ఇటీవల జరిగిన సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. దరిపల్లి కళాశాల ఎన్ సీసీ యూనిట్ నందు జాయిన్ అయినా ప్రతి విద్యార్థిని విద్యార్థి యూనిటీ మరియు డిసిప్లిన్ అలవర్చుకోని కళాశాల కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్ సీసీ కోఆర్డినేటర్ రవి, అకడమిక్ ఇంచార్జ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్లా, ఎన్ఎస్ఎస్ యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, సంజన, నవీన్, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# టీపీసీసీ చీఫ్ ను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి):
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులుగా చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారివెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, మూల మధుకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం కు అందించిన సమ్మె నోటీసు



టేకులపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి): గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యా యుల 48 గంటల సమ్మె నోటీసులు కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అమర్ సింగ్ కి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, జిల్లా నాయకులు బద్రులు అందజేశారు. సమ్మెకు మద్దతుగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, తారబై, రమాదేవి, రాజు, భూక్య కిషోర్ సింగ్, బాలరాజు, రాము, లక్ష్మీనారాయణ, నాగేశ్వరావు, జానకి తదితరులు పాల్గొన్నారు.





# కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమ్మెకు ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మద్దతు

టేకులపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి): గిరిజన సంక్షేమ శాఖ ఐ టి డి ఏ పరిధిలో ఆశ్రమ పాఠశాల లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు చేపడు తున్న సమ్మెకు ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపు తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ ప్రతాప్ సింగ్ ( ఎంపీ నాయక్ )తెలిపారు. ఆశ్రమ పాఠశాలలలో విధులు నిర్వహిస్తూ వస్తున్న సి ఆర్ టి లకు అప్పటి నుండి ఇప్పటివరకు అన్యాయం జరుగుతుందన్నా రు. వివిధ శాఖల్లో ఉన్నటువంటి వారికి టైం స్కేలు ఇస్తూ ఉద్యోగ భద్రత,తర్వాత రెగ్యులర్ చేయడం జరిగింది. కానీ గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు మినిమం టైమ్స్ కూడా వర్తింప చేయలేద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు చేపట్టిన సమ్మెకు ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ వారి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మినిమం టైమ్స్ స్కేలు ఇవ్వాలి,తదనంతరం సర్వీసును రెగ్యులర్ చేయాలి, రెగ్యులర్ వారికి ఎలా విధి విధానం అమలు చేస్తున్నారో అలాగే సి ఆర్ టి లకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెలా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

మాడ్గులపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి):
ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతోఉపయోగపడుతుందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి చాడ. కిషన్ రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి గ్రామానికి చెందిన అల్లంపల్లి రమణమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికసాయం కోసం ముఖ్యమంత్రి సహానిధి కి దరఖాస్తుచేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి చాడ. కిషన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 21 వేల చెక్కును గురువారం స్థానిక నాయ కులతో కలిసి ఆయనలబ్ధిదారుకు అందజేశారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ యువనాయ కులు చెరుకుపల్లి రాజు వల్లపుదాస్ జనార్ధన్ కంచర్ల శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలకు మండల వాసులు ఎంపిక..

జూలూరుపాడు డిసెంబర్ 19 జనంసాక్షి
ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలలో జూలూరుపాడు మండలం నుంచి పాల్గొన్న కబడ్డీ జట్టు ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ జట్టులో క్రీడాకారులైన సూరారం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. సూరారం గ్రామానికి చెందిన గిరిజన యువకులైన కోడెం సాయి, బచ్చుల బాలు లు ఎంతో ప్రతిభను, క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి ఈనెల 27వ తేదీ నుండి జనవరి రెండో తేదీ వరకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంతో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయి, బాలు లను స్థానిక ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంఈఓ జుంకీలాల్, ఎంపీ ఓ తోట తులసిరాం, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య గ్రామస్తులు తదితరులు అభినందించారు..

# కేంద్ర ప్రభుత్వం చే ఇల్లందు మున్సిపాలిటీ కి ప్రశంసలు..

## కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బుక్ లేట్ నందు ఇల్లందు మున్సిపాలిటీ గురించి ప్రత్యేకంగా ముద్రించింది..




ఇల్లందు డిసెంబర్ 20 (జనంసాక్షి):
ఇల్లందు జనాభా సుమారు 40,000. SBM 2.0 (స్వచ్ఛ భారత్ మిషన్ 2.0) కింద, నగరంలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి మూల వర్గీకరణ, హోమ్ కంపోస్టింగ్, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వంటి కార్యక్రమాలు ప్రారంభించబడినవి. కూడలివ్వడం మరియు వ్యర్థాలను తగలబెట్టడం వంటి సమస్యలపై కూడా పట్టుదలతో పనిచేయడం ప్రారంభించబడింది. CSE (సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్) శిక్షణ తర్వాత, ఇల్లందు తన వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను బలపరచడం ద్వారా కేంద్రీకృత వ్యర్థ ప్రాసెసింగ్, సమర్థవంతమైన విధానాలను అమలు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ చర్యలు ఘన వ్యర్థాల వర్గీకరణ, ప్రాసెసింగ్‌ను మెరుగుపరచడం ద్వారా ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాయి. వ్యర్థ ప్రాసెసింగ్ ద్వారా ఆదాయం సేకరణ, ముఖ్యంగా వడపోత చేయబడిన పొడి మరియు తడి వ్యర్థాల నుంచి, ఇల్లందు వ్యర్థ నిర్వహణ వ్యూహంలో ప్రధాన భాగంగా మారింది. సమాజం భాగస్వామ్యంతో పాటు బలమైన వ్యర్థ ప్రాసెసింగ్ మెకానిజంల ద్వారా, ఇల్లందు శుభ్రంగా మరియు హరిత నగరాల కోసం కృషి చేస్తున్న ఇతర పట్టణ స్థానిక సంస్థలకు ఒక మోడల్‌గా నిలిచింది.

# కాంట్రాక్ట్ కార్మికులందరికీ 5 వేల బోనసు హైపవర్ వేతనాలను చెల్లించాలి

## బోర్డు చైర్మన్ జనక ప్రసాద్ కు ఐఎఫ్టియు విజ్ఞప్తి



టేకులపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి): సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు 5 వేల రూపాయల బోనస్ ను చెల్లించాలని, ఏబీసీసీ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కు హైదరాబాదులో వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జే సీతారామయ్య, ఎండి రాసుద్దిన్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి అనురాధ, ఎం శ్రీనివాసులతో కూడిన ప్రతినిధి వర్గం జనక్ ప్రసాద్తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూసింగరేణిలో అన్ని విభాగాలలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ 5 వేల రూపాయల బోనస్ ను వెంటనే చెల్లించాలని,సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని,ఓబీ డ్రైవర్లకు ఆపరేటర్లుగా గుర్తించా లని,రక్షణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాల ని,ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాన్ని ఆదుకోవాలని,ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,సింగరేణిలో 2013 నుంచి అమలు చేయాలని జేబీసీసీఐ నిర్ణయించిన హైపర్ వేతనాలను చెల్లించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం సింగరేణిలో అమలు చేయాలిఅన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్, బోనస్, సెలవులు,యూని ఫామ్,8 గంటల పని, హాస్పిటల్ తదితర సౌకర్యాలను అమలు చేయాలనిసులబ్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులను, కన్వినెన్స్, ఔట్ సోర్సింగ్ వాహనాల డ్రైవర్లను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి సింగరేణిలో అమలు జరుగుతున్న వేతనాలు, సౌకర్యాలని అమలు చేయాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా రైల్వే సైడింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ చట్టబద్ధ హక్కులను అమలు చేయాలన్నారు. గనులు ఓపెన్ కాస్టుల వల్ల భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు పర్మినెంటు ఉద్యోగం కల్పించాలని బోర్డు చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజేందర్, నాయకులు మంగీలాల్, కర్రీ వాసు, చారి, మేకల రామన్న తదితరులు పాల్గొన్నారు.



## యాష్ ట్యాంకర్ బోల్తా క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్

జూలూరుపాడు డిసెంబర్ 19 జనంసాక్షి




మండల పరిధిలోని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ సమీపంలో కొత్తగూడెం ఖమ్మం ప్రధాన రహదారిపై గురువారం యాష్ ట్యాంకర్ బోల్తాపడిన సంఘటనలు క్యాబిన్ పూర్తిగా దెబ్బతినడంతో డ్రైవర్ అందులో ఇరుక్కుపోయాడు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం భోజ్యా తండాకు చెందిన శివా అనే లారీ డ్రైవర్ మణుగూరు బి టి పి ఎస్ నుండి యాష్ ను లోడ్ చేసుకొని దిగుమతి చేసేందుకు గాను సూర్యాపేట జిల్లా జాన్ పాడు సమీపంలోని ఓ సిమెంట్ ఫ్యాక్టరీకి వెళుతున్నాడు. ఈ క్రమంలో జూలూరుపాడు పరిధిలోని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కార్యాలయ సమీపంలో ముందు వెళ్తున్న కార్ని తప్పించబోయి అదుపుతప్పి యాష్ ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ఘటనలో యాష్ ట్యాంకర్ క్యాబిన్ భాగం పూర్తిగా దెబ్బ తినడంతో డ్రైవర్ అందులో ఇరుక్కుపోయాడు. మూడు గంటల పైగా క్యాబిన్లో ఇరుక్కొని డ్రైవర్ నరకయాతన పడ్డాడు. విషయం తెలుసుకున్న జూలూరుపాడు పోలీసులు, అగ్నిమాపక రెస్క్యూ టీం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికులు మరియు క్రేన్, జెసిబి సహాయంతో సుమారు రెండు గంటల పాటు శ్రమించి క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ను అతి కష్టం మీద బయటకు తీశారు. స్వల్ప గాయాల పాలైన డ్రైవర్ను 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ కు ఎలాంటి ప్రాణహాని జరకపోవడంతో పోలీసులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు..

## ఫుట్ పాత్ లను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను తొలగించాలి

**ఐటీడీఏ పిఓ కు వినతి పత్రం అందజేసిన ఆదివాసి సమితి నాయకులు**

భద్రాచలం డిసెంబర్ 19 (జనం సాక్షి):

భద్రాచల పట్టణంలో ఫుట్ పాత్ లను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను తొలగించాలని భద్రాచలం ఆదివాసి సమితి (బాస్)కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి రాహుల్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పిఓ తో మాట్లాడుతూ పట్టణంలోని గిరిజన బాలికల డిగ్రీ హాస్టల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద అక్రమంగా ఫుట్ పాత్ లను ఆక్రమించి బడ్డీ కొట్లు ఏర్పాట్లు చేసుకోవడం వలన సాయంత్రం సమయంలో కొంతమంది ఆకతాయిలు అక్కడికి చేరుకొని మద్యం సేవించి, సిగరెట్లు కాలుస్తూ గిరిజన బాలికలను, విద్యార్థినులను ఈవ్ టీజింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పాత మార్కెట్ ప్రాంతంలో ఫుట్ పాత్ లను ఆక్రమించి కట్టిన వాటిని కూడా తొలగించాలని కోరారు. ఫుట్పాతులు ఆక్రమణకు గురవడంతో పాదచారులు ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఈ విషయంపై పి ఓ స్పందించి వెంటనే బడ్డీ కొట్లనుతొలగించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినారు. పిఓ కు వినతి పత్రం అందజేసిన వారిలో ఆ సంస్థ నాయకులు పాయం రవి వర్మ, కామేష్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేసిన దేశబోయిన నరసింహ

చిట్యాల డిసెంబర్ 29(జనంసాక్షి):

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం నాడు సీఎం కప్ క్రీడల్లో వాలీబాల్ నందు జిల్లా మొదటి బహుమతి సాధించారు. అదేవిధంగా శనివారం 21వ తేదీన జరగబోయే సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ కు నల్గొండ జిల్లా టీం తరపున వెలిమినేడు గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూరాకుల యశ్వంత్, దండు వివేక్,గుండ్లపల్లి మధు ఎంపిక అయ్యారు. తమ గ్రామ విద్యార్థులు బహుమతి గెలిచి, జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల వెలిమినేడు గ్రంథాలయ సమాచార కేంద్రం చైర్మన్ దేశ బోయిన నరసింహ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రోత్సహిస్తూ తమ గ్రామం తరపున సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, క్రీడల్లోనూ, విద్యలోనూ విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగాలని వెలిమినేడు గ్రామ పేరును నిలబెట్టే విధంగా అన్ని అంశాలలో ఉత్సాహంగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## అక్రమ మద్యం బెల్ట్‌షాపులు తొలగించాలి




పాల్వంచ, డిసెంబర్ 19 (జనంసాక్షి) :

పాల్వంచ మండలంలో గల అక్రమ మద్యం బెల్ట్‌షాపులను తొలగించాలని మహిళా సేన రాష్ట్ర నాయకురాలు మాలోత్ ఘంసి బాయ్ డిమాండ్ చేశారు. సేవాలాల్ మహిళా సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాల్వంచలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆక్రమంగా మద్యం అధిక ధరలు అమ్ముతూ ప్రతి గిరిజన తండాలలో, గూడాలలో విపరీతంగా మద్యం బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలిసాయన్నారు. ఏజెన్సీలో గిరిజనుల చట్టాలను విరుద్ధంగా మద్యం మరియు ప్రైవేటు ఫైనాన్స్ తో గిరి జనాన్ని రక్తమును పిండి సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు, ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పరోక్షంగా ఎక్సైజ్ శాఖ సహకరిస్తుందని మండిపడ్డారు. తక్షణమే ఎక్సైజ్ శాఖ వారు ఆక్రమ మద్యం అధిక ధరలు మరియు బెల్టు షాపులపై చర్యలు తీసుకోకపోతే త్వరలోనే మహిళా సేన ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కార్యచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు జరపల పరమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి యోగి నాయక్, మహిళా సేన జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతీ బాయి, పాల్వంచ మండల అధ్యక్షురాలు నందిని బాయి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రకళబాయి, నిర్మల బాయి, బుజ్జి బాయి, రాంబాయి, శారద బాయి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాకు కుర్చీలు వితరణ

కల్లూరు డిసెంబర్ 19(జనం సాక్షి)

కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్ల ఇటీవల నూతనంగా ప్రారంభించిన పల్లె దవఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కల్లూరు ఏ సబ్ సెంటర్ కి కుర్చీలను కల్లూరు గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ షేక్ అఫ్రోజ్ గురువారం వితరణగా అందజేశారు.కార్యక్రమంలోహెచ్ఈఓ %డ% హెల్త్ సూపర్వైజర్ రామారావు ఏఎన్ఎం రజిని, ఆశ వర్కర్లు సమాధానం , మైసమ్మ , వసంత , తార, రాఘవేంద్ర కుమారి, మరియా కుమారి, జమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాడిన సుశీల గోపాలన్ సేవలు మరవలేనివి: జిట్ట సరోజ

చిట్యాల డిసెంబర్ 19(జనంసాక్షి)

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు సుశీల గోపాలన్ మహిళా హక్కుల కోసం కడవరకు పోరాడారని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ లో సుశీల గోపాలన్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. పేద ప్రజల కోసం నిరంతరం పని చేసిన సుశీల గోపాలన్ ను సేవలను మహిళలు, విద్యార్థినీలు మరువకూడదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పి గీత, లక్ష్మి, యాదమ్మ,మంగ, సుజాత, అంజమ్మ, వరలక్ష్మి, జయమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ




చిట్యాల డిసెంబర్ 19 (జనంసాక్షి)

నల్లగొండ లక్ష్మీ గార్డెన్స్ లో ఈనెల 28 నుండి 30 వరకు నిర్వహించే యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభల గోడపత్రికలను చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరము మాట్లాడుతూ ఈ సమావేశానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మంత్రి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి పలువురు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు ప్రతి ఉపాధ్యాయుడు ఈ సమావేశాల్లో పాల్గొనాలి కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల శాఖ అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య, బొప్పని యాదయ్య, గడిగోజు సతీష్,రంగా రామలింగయ్య, జానకి,తోట చంద్రశేఖర్,గోగికారి మాధవి, నకిరేకంటి శ్రీధర్,ఎండి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన గుర్రంపోడు అయ్యప్ప స్వాములు..

గుర్రంపోడు మండలం డిసెంబర్ 19 (జనంసాక్షి)

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలధారులు గురువారం మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో ఇరుముడులు కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. గురుస్వాములు వెలుగు యాదయ్య,సముద్రాల దైవాదీనం,గంగసాని సతీష్,పగిళ్ళ శేఖర్ లు అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. అయ్యప్ప మాలను ధరించి 41 రోజులు కఠిన నియమనిష్టలతో ఉండి నేడు శబరిమల యాత్రకు బయలుదేరి విజయవంతంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కిరణ్ కుమారాచార్యులు, అయ్యప్ప స్వాములు,భక్తులు, బంధువులు,మండల కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నామస్మరణే ఈ దేశ ప్రజల రక్ష

**◆సకల జనులకు మార్గదర్శి అంబేద్కర్ ◆అమిత్ షా మనువాద ఆలోచనలు మానుకోవాలి,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**◆అంబేద్కర్ వాదం శాస్త్రీయమైనది ◆ కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు: పాలడుగు నాగార్జున**

నలగొండ రూరల్,డిసెంబర్ 19, (జనంసాక్షి) భారత దేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు.పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమే అన్నారు.ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ




ఆకాంక్షలకు వ్యతిరేకమన్నారు. అసమానతల ను అస్పృశ్యతులను సృష్టించడమే పనిగా ఈ మతోన్మాద పాలకులు పెట్టుకున్నారని వారన్నారు. ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు.తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి కేంద్రమంత్రి మోడీ అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా, బొల్లు రవీందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపక లక్ష్మినారాయణ,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మనుపటి బిక్షం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ,వ్యాకస జిల్లా నాయకులు మన్నెం బిక్షం, నాయకులు పరిపూర్ణ చారీ,అద్దంకి రవీందర్,జిల్లా అంజయ్య, అవుటా రవీందర్, శంకర్, శివ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా ఎంపి సభ్యత్వాన్ని రద్దు చేయాలి : యేకుల సురేష్





కొండమల్లేపల్లి, డిసెంబర్ 19 జనంసాక్షి పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలి. రాజ్యాంగాన్ని ,150 కోట్ల ప్రజల హక్కులను అవమానించిన కేంద్ర హెూం మంత్రిప్రపంచ దేశాలు గౌరవించినటువంటి సింబల్ ఆఫ్ నాలెడ్జ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా.రాజ్యాంగం ద్వారా మత స్వేచ్ఛ కల్పించబడినటువంటి రాజ్యాంగ నిర్మాతను అవమానించిన కేంద్ర హెూంమంత్రి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా పార్లమెంటులో చోటు దక్కించుకొని సోయి మరిచిన అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై, రాజ్యాంగంపై బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ఎంత గౌరవం ఉందో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాటలతో బట్టబయలు బుధవారం పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అమిత్ షాను కేంద్ర హెూమ్ మంత్రి పదవి నుండి వెంటనే తప్పించాలని గురువారం నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రస్తుతం జరిగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బుధవారం రాజ్యాంగంలో కల్పించిన హక్కులు ప్రజలకు ఎంతమేరకు అందుతూన్నాయి రాజ్యాంగంపై ప్రతిపక్షాలు చర్చకు పట్టు పట్టగా దేశ హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని హేళన చేసే విధంగా మాట్లాడి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగం, దేశంలోని ప్రజలను అవమానపరిచారు కావున దీనిపై పార్లమెంటరీ కమిటీ, స్పీకర్ తక్షణం స్పందించి అమిత్ షా యొక్క పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసినటువంటి సేవలు దేశానికి మరువలేనటువంటి భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ఎన్నో హక్కులను అందించారని దేశంలోనే అన్ని కులాలకు అన్ని మతాలకు అన్ని వర్గాలకు లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలతో కూడిన హక్కులను దేశంలోని 150 కోట్ల ప్రజలకు మహెూన్నతమైనటువంటి వ్యక్తి అని కొనియాడారు. ఇట్టి విషయాన్ని ప్రపంచమంతా గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఎంతగానో గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పుకున్నాయి.అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచ నాలెడ్జ్ డే గా ప్రకటించుకున్నాయి ఇలాంటి వ్యక్తిపై పార్లమెంటులో ఆ విధంగా మాట్లాడడం సరైంది కాదన్నారు దేశంలో మత స్వేచ్ఛ ద్వారా గుళ్ళకు మసీదులకు చర్చిలకు రాజ్యాంగబద్ధంగా నేడు వాటిని కాపాడుతున్నది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించినటువంటి రాజ్యాంగం ద్వారానే చట్టసభల్లో ప్రవేశించి కేంద్ర హెూం మంత్రి స్థానంలో అమిత్ షా కి అక్కడ నిలబడే అవకాశాన్ని కల్పించింది కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కుల గురుంచి తెలవకుండా చట్టసభల్లోకి ప్రవేశించి రాజ్యాంగ నిర్మాతను ఈ విధంగా తక్కువ చేసి మాట్లాడడం తగదన్నారు.గొప్ప మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించి రాజ్యాంగాన్ని తొలగించే కుట్ర చేస్తున్నందుకు దేశ హెూం మంత్రి అమిత్ షా మాటలే కారణంగా కనబడుతున్నాయి లేని పక్షంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే స్పందించి అమిత్ షా తో క్షమాపణలు చెప్పించి వెంటనే తన పదవిని తొలగించే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా కొద్దిరోజుల్లో పార్లమెంట్ కమిటీ అమీషా పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన ఆరోపణలపై స్పందించి తన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అత్యంత వైభవంగా తిరుప్పావడ సేవ

**మేళ్లచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు**

మేళ్లచెరువు (జనంసాక్షి):



మండల కేంద్రంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము నందు తిరుప్పావడ సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ధనుర్మాస మహెూత్సవంలో భాగంగా ఈరోజు నాలుగో రోజు సందర్భంగా స్వామివారికి సుప్రభాతం ప్రా తః కాలార్చన తదుపరి తిరుప్పావై పాశుర విన్నపం జరబడింది.ఈ నాలుగో రోజు పాశురంలో వానదేవుడు అయిన పర్జన్యుడు చక్కగా కురవాలని పద్మనాభుడి యొక్క శంకు చక్ర ధనస్సుల వలె మెరుపులతో బాగా కురవాలని,పాడిపంట బాగుండాలని విన్నవించడం జరిగింది. ఈరోజు గురువారం సందర్భంగా తిరుప్పావడ సేవ సారెడ్డి రామలింగారెడ్డి– అప్పమ్మ దంపతులచే జరువబడింది. ఇట్టి కార్యక్రమం లో అర్చకులు నరగిరి నాధుని రంగాచార్యులు,శ్రీ దత్త విష్ణు, నల్లూరి తరుణ్, సుదర్శన్ ప్రసాదాచార్యులు ,మరియు భక్త బృందం పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్



నేరేడుచర్ల (జనంసాక్షి) :

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ మాట్లాడుతూ. పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలన్నారు.ఎస్సీ వర్గీకరణ వద్దు,దళితులంతా కలిసి ఉంటేనే ముద్దు,రిజర్వేషన్లు పెంచాలి, రాజ్యాధికారం దిశగా పోవాలని పిలుపునిచ్చారు.అరెస్ట్ అయిన వారిలో జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు వనపట్ల శోభ,మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొదమగుండ్ల నాగరాజు,మండల అధ్యక్షుడు పత్తిపాటి రమేష్,మండల అధ్యక్షురాలు చింతమల్ల దివ్య,వాస చైతన్య,బోనాల సంపూర్ణ,పత్తిపాటి కుమారి, పలువురు నాయకులు ఉన్నారు.

## కొత్త రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

**రైతు సంఘం నాయకులు**

చిట్యాల డిసెంబర్ 19(జనం సాక్షి)

కేంద్ర ప్రభుత్వం నల్ల రైతు చట్టాలను తిరిగి తీసుకు రావాలనే యోచనను విరమించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో గురువారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ నల్ల జెండాలు, బ్యానర్ లతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిపిన ఆందోళన, పోరాటాల ఫలితంగా కొత్తగా తెచ్చిన రైతు చట్టాలను రద్దు చేస్తాం అని ప్రధాని మోడీ అధికారిక ప్రకటన చేసినా, మళ్లీ తీసుకు రావాలని ప్రయత్నాలు ముమ్మరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు,జిట్ట స్వామి, రైతు సంఘం మండల నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను అడ్డుకున్న పోలీసులు




కొండమల్లేపల్లి, డిసెంబర్ 19 జనంసాక్షి : తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు కమిటీ ఛలో అసెంబ్లీ ముట్టడి పిలుపుమేరకు కొండమల్లేపల్లి మండలం నుంచి బయలుదేరి వెళ్లిన మాల మహానాడు ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు అన్నిమల్ల సురేష్, దేవరకొండ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు యేకుల అంబేద్కర్, మండల ఉపాధ్యక్షులు జాగటి శ్రీను, చేపూరి రాజేష్, నాగటి యాదయ్య, మేడిపల్లి శేఖర్, యేకుల సురేష్, జాగటి జనార్ధన్, అన్నిమల యాదయ్యలను కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం ఉదయం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ దేశంలో సుప్రీంకోర్టు చెప్పిన విధంగా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వర్గీకరణ అనుకూలమైనటువంటి ప్రకటనలు చేయడం సమంజసం కాదన్నారు రాజ్యాంగం విలువలను కాపాడే విధంగా వర్గీకరణపై అసెంబ్లీలో చర్చ జరగాలని అసెంబ్లీ ముట్టడికి బయలు దేరామని తెలిపారు ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాపాడే టటువంటి దిశలో పని చేయాలే కానీ భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ వర్గీకరణకు మద్దతు తెలపడం సమంజసం కాదన్నారు వర్గీకరణ పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనదని గతంలో కూడా సుప్రీంకోర్టు తెలిపిందని మళ్లీ దానిని దొడ్డిదారిలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెడుతూ బడుగు బలహీన వర్గాలను అణచివేసే కుట్ర చేస్తూ రిజర్వేషన్లు పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు దాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వర్గీకరణకు మద్దతు తెలుపకూడదని వారు అన్నారు లేనిపక్షంలో ఇలాంటి అరెస్టులు ఎన్ని చేసినా ముందు ముందు ఎన్నో ఉద్యమాలు చేసి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని వారు తెలిపారు.




## శ్రీ విద్యాభారతిలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం..

తుంగతుర్తి డిసెంబర్ 19 (జనం సాక్షి)
ఉషోదయ లేజర్ ఐ హాస్పిటల్ రాయపురం నకిరేకల్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచన చేశారు ఎవరికైతే దృష్టిలోపం ఉందో వారిని గుర్తించి వివరాలు తీసుకున్నారు ప్రతి మనిషికి కళ్ళు ప్రధానమని అట్టి కళ్లను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బాల్యం నుంచే దృష్టిలోపం సరిదిద్దడం వల్ల పిల్లల భవిష్యత్తు బావుంటుందన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల సిబ్బంది సంధ్య. దివ్య. రాజుతోపాటు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కోట వెంకట గోపాల్. అంబటి రమేష్. తడకమళ్ళ సురేష్.హీరోజీ. తదితరులు పాల్గొన్నారు.



## బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఎన్నారం విద్యార్థిని ప్రతిభ జిల్లా ద్వితీయ స్థానం, రాష్ట్ర స్థాయికి ఎంపిక

### డీఈవో చేతుల మీదుగా ప్రశంస పత్రం , షీల్డ్ అందుకున్న సిరి



రామన్నపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి): జిల్లా స్థాయి బయో సైన్స్ టాలెంట్ పరీక్షలో ఎన్నారం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జిల్లా ద్వితీయ స్థానం పొందారు. మండలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన బండమీది శ్రీను కుమార్తె బండమీది సిరి అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. జిల్లా స్థాయి బయో సైన్స్ టాలెంట్ పరీక్షలో 12 మండలాల విద్యార్థులతో పోటీ పడి ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర స్థాయికి ఎంపికయింది. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా సిరి ని పలువురు అభినందించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా డిఇఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రం మరియు షీల్డ్ అందుకోవడం జరిగిందనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నమాల తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి విద్యార్థులల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని బయటికి తీసే ప్రయత్నం నిరంతరం చేస్తున్నామనిగైడ్ టీచర్ నీలం శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎన్ఓ శ్రీనివాస్ డీఈవో సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జంగమ్మ , ఉపాధ్యాయులు జహీంగిర్ ,జగదీశ్వర చారి , విష్ణు , విజయ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ అసోషియేషన్ మేళ్లచెరువు మండల అడ్ హక్ కమిటీ నియామకం

మేళ్లచెరువు (జనం సాక్షి )
మేళ్లచెరువు:రాష్ట్ర కబడ్డీ అసోషియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల అడహక్ కమిటీ నియామకం గురువారం మండల కేంద్రంలోని కస్తూరి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగింది.రాష్ట్ర కమిటి చైర్మన్ భూలోక రావు,కన్వీనర్ కర్తయ్య,సభ్యులు మధు సమక్షంలో మేళ్లచెరువు మండల కమిటీ ఏకగ్రీవ నియామకం జరిగింది.కమిటీ నూతన అధ్యక్షులుగా శెట్టి రామచందర్ రావు,సెక్రటరీగా మొర్రిమేకల బసవయ్య,కోశాధికారిగా ముడెం శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి సురేష్,కాకునూరి ప్రవీణ్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలుగా బత్తుల మోహన్,భూతం గోపి,ఈసి సభ్యులుగా బత్తుల బాలస్వామి,శేషం గోపి,ఓర్సు మహేష్,మాడుగుల రవి నియామకమైనట్లు చైర్మన్ భూలోకరావు తెలిపారు.మండలంలోని ఔత్సాహిక కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం,ఆశీస్సులతో ఈ పదవి దక్కడం సంతోషకరమని,క్రీడాకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని కమిటీ అధ్యక్షుడు శెట్టి రామచందర్ రావు ఈ సందర్భంగా తెలిపారు.

## మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొండమల్లేపల్లి, డిసెంబర్ 19 జనంసాక్షి :
మాజీ సర్పంచ్ స్వర్గీయ అందుగుల ముత్యాలు కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. గురువారం సాయికృప ఫంక్షన్ హాల్ లో స్వర్గీయ అందుగుల ముత్యాలు దశదినకర్మలో పాల్గొని అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందుగుల ముత్యాలు ఆకస్మిక మరణం బాధాకరకరమని కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయింది అన్నారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్, అందుగుల లింగయ్య, రమావత్ కృష్ణ నాయక్, బూడిద మల్లేష్, అందుగుల కృష్ణ, అందుగుల వినయ్, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి బుద్ధి చెబుతాం

**- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం ..**

**-అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కట్ట గాలీభ్ రోషన్..**



సంస్థాన్ నారాయణపురం. (జనం సాక్షి):
ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రేవంత్ రెడ్డి మాదిగల పక్షపాత వైఖరిని నిరసిస్తూ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా, అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న, మాలలను రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ మాలలను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్టయినా నారాయణపురం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, ఎంతవరకైనా పోరాడి ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిగలకు పూర్తి మద్దతుగనిలుస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల పక్షవాత వైఖరి అవలంబిస్తున్నాడని అన్నారు. గత ఎన్నికల్లో మాలలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కీలక భూమిక పోషిస్తే ఇప్పుడు మమ్ములను కనీసం పరిగణలోకి కూడా తీసుకోకుండా మా మాలల వాదనలను, విజ్ఞప్తులను, వినతులను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏదైతే ఉందో దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలుపరిచే ప్రయత్నం ఏదైతే ఉందో దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి సాయశక్తుల మాలలం కృషి చేస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు గుండమల్ల మల్లేష్, మహేశ్వరం స్వామి, గుండమల్ల రమేష్, గుండుమల్ల లింగస్వామి, గుండమల్ల కిరణ్ కుమార్, చల్ల శ్రీనివాస్ తదితరులు తదితరులు ఉన్నారు.



## అనంతారం గ్రామంలో క్షయ వ్యాధి పరీక్షలు

పెన్ పహాడ్ డిసెంబర్ 19 (జనంసాక్షి) :
మండల పరిధిలోని అనంతారం గ్రామం ఆరోగ్య ఉప కేంద్రం వద్ద గురువారం క్షయ వ్యాధి గుర్తింపు పరీక్షల క్యాంపును నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిహెచ్ఈవో భూతరాజు శ్రీనివాసులు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారించ తగిన వ్యాధిని మందులతోనే వ్యాధి నివారించవచ్చని క్షయ వ్యాధిగ్రస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ లక్షణాలు ఉన్న రోగులు ముందస్తుగా పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు అనంతరం ఏ సి ఎఫ్ (%ూాష్ఱజవ ఝంవ టఱఅఎఱఅస్త్ర%) క్యాంప్ నిర్వహిండం జరిగిందని ఈ క్యాంపులో 16 మంది నుండి అనుమానిత స్పుటము నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ టి లింగాల రాజు, ఏఎన్ఎం దుర్గ, ఆశా కార్యకర్తలు సబితా, లక్ష్మీ , జహంగీర్ బి,లలిత, రాధ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి



పెన్ పహాడ్ డిసెంబర్ 19 (జనం సాక్షి) :
గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని జి పి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీవో జే వెంకటేశ్వరరావుకు ఈనెల 27,28న సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన టోకెన్ సమ్మెకు సంబంధించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,786 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది కార్మికులందరినీ పర్మినెంట్ చేసివారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని, గ్రామాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి కనీస వేతనం 26 వేలుగా అమలు చేసి,పదవీ విరమణ తర్వాత 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా సౌకర్యం కల్పించి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 27 28న టోకెన్ సమ్మెను చేయడంతో పాటు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిపి కార్మికులు గుగ్గిళ్ళ రవి, నకిరేకంటి నరసయ్య, కట్టోజు శ్రవణ్, ఒగ్గు మట్టయ్య, ఎల్లమ్మ, సత్తెమ్మ ,గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తోనే బలహీన వర్గాల అభ్యున్నతి కునూరు సంజయ్ దాస్ గౌడ్



ప్రధాని నరేంద్ర మోడీ బలహీన వర్గాల పక్షపాతి అని బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకోసమే విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించారని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. 101 బూతు కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథిగా హాజరై నూతన బూత్ కమిటీ అధ్యక్షులు గా ఐతారాజు సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సైదులు కు ధ్రువీకరణ పత్రాలు సంజయ్ దాస్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,సీనియర్ నాయకులు కన్నబోయిన మాలింగం, చికిలమెట్ల అశోక్,గుండాల నరేష్ గౌడ్,పల్లె వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.



## బస్టాండ్ ఆవరణలో గంటల కొద్ది వాహనాలు నిలుపరాదు

**టి. రమేష్ బాబు,దేవరకొండ ఆర్టీసీ డిపో డియం**

**కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ను ఉపయోగించుకోవాలి**

దేవరకొండ,డిసెంబర్ 19(జనం సాక్షి)
దేవరకొండ పట్టణ పాత బస్టాండ్లోని ప్రయాణికులకు కష్టాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. కొత్త బస్టాండు ఆవరణలో పార్కింగ్ స్టాండ్లు ఉన్నా... ద్విచక్రవాహనదారులు తమ వాహనాలను అయినా పాత బస్టాండు ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ గంటలాకొద్ది వాహనాలుపార్కింగ్ చేస్తున్నారు. అయితే ప్రయాణికులకు అసౌకర్యంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తుండడం పట్ల ఆర్టీసీ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో ఎవరైనా తమ వాహనాలను గంటల కొద్దీ పార్కింగ్ చేస్తే వాహనదారులకు జరిమాన తో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఆర్టీసీ డిఎం టి. రమేష్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త బస్టాండ్ ఆవరణలో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశామని, ఈ సదుపాయాన్ని వాహనదారులు ఉపయోగించుకోవాలని కోరారు.

## ధర్మారెడ్డి పల్లి, పిల్లాయి పల్లి కాలువ మిగులు పనులకు నిధులు మంజూరు

**- రైతుల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రభుత్వం**

**- సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేకు పాలాభిషేకం**



రామన్నపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి):
రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో పాలాభిషేకం చేసినారు ధర్మారెడ్డి కాలువ 129 కోట్లు, పిల్లాయిపల్లి కాలువ 95 కోట్లు కాలువ మిగులు పనులకు మంజూరు చేసి రామన్నపేట, చిట్యాల, నార్కట్ పల్లి మండలాల రైతన్నల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ లో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జమీరుద్దీన్ మండల కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, మొహమ్మద్ నాసర్, వనం చంద్రశేఖర్, రాయిని రమేష్, జెల్లా వెంకటేశం, కోట సుధాకర్, మోటే రమేష్, మొహమ్మద్ అక్రం, బొడ్డు శంకరయ్య, శేఖర్, లవణం సాయి, మహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.




## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

మాడ్గులపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి)
ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహా నాడుఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు గురువారం చలో అసెంబ్లీకార్యక్రమంలో పాల్గొనకుండా మండలానికిచెందినమాలమహానాడు నాయకులను మాడ్గులపల్లి పోలీసులు మందస్తు అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన మద్దెల వెంకన్న,తెల్లమల్ల సంపత్, తెల్లమల్ల సతీష్, గోలి వేణు,జూకంటి శివ, జాకంటి రమేష్,జక్క నాగరాజుల ను పోలీసు స్టేషన్ ఉంచారు.

## పత్తి పంట సాగులో అధిక సాంద్రత పద్ధతిపై అవగాహన



పెన్ పహాడ్ డిసెంబర్ 19 (జనం సాక్షి) :
మండల పరిధిలోని అనాజిపురం రైతు వేదికలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పత్తి పంట సాగులో అధిక సాంద్రత పద్ధతిపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి పత్తి పంట సాగు అవలంబించడం ద్వారా జాతీయ పత్తి పరిశోధనా స్థానం నాగపూర్ వారు, ఎంపిక చేసిన సూర్యాపేట జిల్లా రైతుల ఖాతాలోకి నేరుగా విత్తనాలకు అయ్యే ఖర్చు, మొక్క శాకీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్వాటుక్లోరైడ్ (చమత్కార్) మందు ఖర్చు, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకరానికి 5 వేల రూపాయల వరకు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యలైన లింగాకర్షణ బుట్టలు,జిగురు అట్టలు (నీలం, పసుపు మరియు తెలుపు రంగులు), సోలార్ దీపపు ఎర,వాటిని వాడుకునే విధానాల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున దాని నినరణకు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు ఎరువుల యాజమాన్యం, మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటు క్లోరైడ్ (చమత్కార్) ఉపయోగాలను రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది పత్తి తీత అనంతరం పత్తి కట్టెలను కాల్చకుండ కాటన్ శ్రెడ్డర్ ను ఉపయోగించి పత్తి కట్టెలను ముక్కలుగా చేసుకొని అదే నేలలో కలియ దున్నితే నేల యొక్క సారం పెరగడమే కాకుండా గులాబి రంగు పురుగు ఉనికిని కూడా నివారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కె వి కె ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, రైతులు, విద్యార్థులు, పాల్గొన్నారు..

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు



పెన్ పహాడ్ డిసెంబర్ 19 (జనం సాక్షి) :
విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు అన్నారు. మత్తును చిత్తు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ గురువారం నిర్వహించి, మాట్లాడారు విద్యార్థులు మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను దరిచేరనీయరాదని మత్తు అనే మాయ ఇదివరకు పెద్దోళ్ల వ్యవహారంలా ఉండేది కానీ ఇప్పుడు పల్లెల్లోకి, గల్లీల్లోకి చొరబడి విద్యార్థులను, యువతను ఈ రొంపిలోకి దింపుతుందని ఆరోగ్యాన్నే కాదు మానసిక ప్రశాంత తను నాశనం చేస్తుందని వీటి ద్వారా విద్యార్థుల చదువులు ఆగమవుతున్నాయని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని. చాప కింద నీరు లా విస్తరిస్తున్న ఈ సమస్యకు పరిష్కార దిశగా కేంద్ర సామాజిక, న్యాయ , మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మొదలైనదే నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడమే దీని ప్రధాన ఉద్దేశమని అన్నారు. మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు యువత విద్యార్థులు బానిసలు కాకుండా ఉండడానికి ప్రజల, తల్లిదండ్రుల, విద్యార్థినీ విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యమైనదని అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి,ఎపిఓ రవి, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కమ్యూనిటీ మొబిలైజర్ ఒగ్గు సోమన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ స్వప్న, ప్రధానోపాధ్యాయులు, శ్రావణి, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్త ఊర్మిళాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటం దగ్ధం..



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 19 (జనం సాక్షి) :
పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేపదే అంబేద్కర్ ని ప్రస్తావించడం ఎందుకు అని ఇంకా వ్యంగ్యంగా అంబేద్కర్ ని అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని అంబేద్కర్ ని అవమానిస్తే చెప్పు దెబ్బలు తప్పవని అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు అన్నారు. గురువారం అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శించి నిరసన చేపట్టి అమిత్ షా చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద శక్తులు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన బహుజన మైనార్టీ వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం పరిపాటిగా పెట్టుకున్నారని అన్నారు. దేశభక్తుల ముసుగులో ఉన్న దేశద్రోహులు దేశాన్ని పరిపాలిస్తున్నారని దేశాన్ని కులాలు, మతాలుగా ప్రాంతాలుగా విభజించి పాలిస్తున్నారని విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దేశం నలిగిపోతుందని ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని ఏకంగా కేంద్ర హోంశాఖ పదవిలో ఉన్న అమిత్ షా నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సింది పోయి వారిని అవమానించే విధంగా మాట్లాడడం నిజంగా సిగ్గుచేటన్నారు. వెంటనే నరేంద్ర మోడీ అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని అమిత్ షా వెంటనే ముక్కు నేలకు రాసి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు చుక్క స్వామి, మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి. మజర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్, నాయకులు గ్యాస్ చిన్న, కాకునూరి మహేందర్, బట్టు సందీప్ ,ఎండి అబేద్ అలీ , ఎండి అక్తర్ ,ఎజాజ్ కెకెఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, బెండ ఆంజనేయులు, ఎండి సిరాజ్ పాల్గొన్నారు.

ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో
పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఉద్దేశించి అవమానపరిచే విధంగా బిజెపి నాయకుడు కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపుమేరకు గురువారం భువనగిరి పట్టణంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , అమిత్ షాను కేంద్రం మంత్రివర్గం నుంచి తొలగించాలని అంబేద్కర్ ని గురించి చులకనగా మాట్లాడినందుకు దేశ .. ప్రజలందరికీ క్షమాపణలు చెప్పవలసిందిగా, పార్లమెంటు ముందు ముక్కు నేలకు రాయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఎన్ ఎస్ యు ఐ, జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్, పల్లెపాటి నితిన్ నివస్ పులుగం ఆర్య , దుర్గాప్రసాద్, సాయి, శరత్ పాల్గొన్నారు.



## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానానికి బోరు మోటారు సహాయం

దేవరకొండ, డిసెంబర్ 19(జనంసాక్షి)
దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో పట్టణానికి చెందిన కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం ఆర్థిక సహకారంతో బోరు, మోటారును సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. 238 ఫీట్లకు బోరులో నీరు పడిన ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం కొరకు 320 ఫీట్లు బోరు వేయించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి పాటుపడిన కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ భవాని మృత్యుంజయేశ్వర దుర్గామాత స్వామివార్ల దివ్యమంగళ ఆశీస్సులు ఎల్లవేళలా కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం కుటుంబ సభ్యులందరిపై ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాత కొండ్ర శ్రీశైలం, గాజుల ఆంజనేయులు, వనం చంద్రమౌళి, శిరందాసు కృష్ణయ్య, వనం బిక్షమయ్య, దేవస్థానం అధ్యక్షులు వనం సుజాత జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి మన్న మణిదీప్, కోశాధికారి చెరుపల్లి ఎల్లయ్య, కార్యదర్శి పగిడిమర్రి సతీష్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీకి చేంజ్ మేకర్స్ అవార్డు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
చేంజ్ మేకర్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో చేంజ్ మేకర్స్ అవార్డును సూర్యాపేట మున్సిపాలిటీ అందుకుంది. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, ప్లాస్టిక్ వ్యర్థాలతో టైల్స్, బ్రిక్స్, మ్యాట్లు,ఇతర వస్తువులు తయారు చేయడం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్, ఏంఓహెచ్ యుఏ సంయుక్తంగా ఢిల్లీలో ఈ నెల19న సిల్వర్ హోక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ అవార్డు కార్యక్రమంలో సీఎస్ఈ డైరెక్టర్ డాక్టర్ సునీత నరైన్ చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డును సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చిప్పలపల్లి శివప్రసాద్ అందుకున్నారు. చేంజ్ మేకర్స్ అవార్డు సూర్యాపేట మున్సిపాలిటీకి రావడం పట్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ బి.శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ కు అభినందనలు తెలిపారు.






## రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లారీ, ఆటో, ట్రాక్టర్, కార్, గూడ్స్, మొదలైన కార్మికులందరికి సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువులను ఒక చోట నుండి మరొక చోటుకు చేరవేయటంలో, ప్రజలను వారి గమ్య స్థానాలకు తీసుకుపోవడంలో రవాణా రంగ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికులు ప్రభుత్వాల నుండి ఎలాంటి ప్రయోజనం పొందడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వలన ఆటో కార్మికులు ఆదాయం కోల్పోయారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోవటం వలన కుటుంబాలను పోషించుకోలేక, ఫైనాన్స్ చెల్లించలేక, ఫైనాన్స్ వారి వేధింపులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన లేబర్ కోడ్స్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రవాణా కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వి.సాయికుమార్, బచ్చలకూరి స్వరాజ్యం, వట్టె యర్రయ్య, నీలా రామ్మూర్తి, జూలకంటి కిషోర్ కుమార్, వజ్జె సైదయ్య తదితరులు పాలొన్నారు.




## డ్రగ్స్ నివారణపై అవగాహన

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఆదేశానుసారం గురువారం జిల్లాలోని అన్ని మండలాల్లో పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు,డ్రగ్స్ నివారణపై పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహరావు, సూర్యాపేట మండల డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడివోలు మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని అన్నారు. జీవితాలను ప్రభావితం చేసే డ్రగ్స్ కు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపీవో లు, సూపర్ వైజర్స్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోమని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించాలి

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి):
రామన్నపేటలో ఏర్పాటు చేయబోయే అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి అనుమతులు ఇవ్వడం లేదని, ఇక్కడ ఏర్పాటు చేయబోమని స్పష్టమైన ప్రకటన చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదాని సంస్థ కొనుగోలు చేసిన భూమి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. ఇక్కడ ఫ్యాక్టరీ ఏర్పడితే వ్యవసాయం, కులవృత్తుల పై తీవ్రమైన ప్రభావం ఉంటుందని వివరించారు. రామన్నపేట, కొమ్మాయిగూడెం సిరిపురం, వెల్లంకి, బోగారం, పెద్దకాపర్తి తో పాటు అనేక గ్రామాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును విరమించుకుంటాం అనేదాక అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, లవణం రాము, ఆవుల శ్రీధర్, ఎడ్ల రామచంద్రారెడ్డి, ఎండి మోసబ్, చిన్న పాక రమేష్, నల్ల సైదులు, చెరుకు ఉపేందర్, శివరాత్రి కుమార్, బాసాని రాజు, బద్రి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం : ప్రజా సంఘాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 19 (జనంసాక్షి) :

అహంకారపూరితమైన, తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన రాజ్యసభలో అవమానకరమైన, అహంకారపూరిత వాక్యాలు చేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, కల్లుగీత కార్మిక సంఘాల జిల్లా కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను అగౌరవపరిచి , అపహాస్యం చేయడానికి ప్రయత్నించిన హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, భారత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. గురువారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ్మ , అన్నంపట్ల కృష్ణ , గడ్డం వెంకటేష్, బొలగాని జయరాములు మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు జరిగిన అవమానమని అన్నారు. భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారని అన్నారు. డాక్టర్ బి.ఆర్.



అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించాయని తెలియజేశారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయ ఆవేదన వెలిబుచ్చారు. షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలో కులతత్వం, మతతత్వం ఉండడం వల్ల రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదనే విషయం మరోసారి రుజువు అయిందని తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్, బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారిలో లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని ఈ మతోన్మాదులను మనువాదులను ఈ దేశము నుండి గద్దె దింపే వరకు పోరాడదామని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్ , డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి. సలీం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు న్యాయవాది బొడ్డు కిషన్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కమిటి సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, నాయకులు పాలడుగు రవి, నల్లగారి నర్సింహ,మావురం కృష్ణ పాల్గొన్నారు.



# ధ్యానంతో శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత

**శాకాహారమే మానవులకు సరైన ఆహారం**

**ఘనంగా శివసాయి పిరమిడ్ ధ్యాన మందిరం పంచమ వార్షికోత్సవం**

**అలరించిన సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు**




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

శాకాహారమే మానవులకు సరైన ఆహారమని, ధ్యానం వలన శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత,ఏకాగ్రత లభించడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతోందని రాజమండ్రి పిఎస్ఎస్ఎం విశిష్ట అతిథి నాదయోగి బిరుదాంకితులు గణేష్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల శివసాయి పిరమిడ్ ధ్యాన మందిరం పంచమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిరమిడ్ లో ధ్యానం చేసినప్పుడు, పిరమిడ్ శక్తి వలన శరీరంలో విద్యుత్ అయస్కాంత జీవన రసాయన చర్యలు జరిగి దేహంలోని ప్రతి కణం శుభ్రపరచడం జరుగుతుందని, అన్ని అవయవాల కణజాలం యొక్క సామర్థ్యం పెరిగి అఖండమైన మానసిక వికాసం కలుగుతుందన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఆనందంగా జీవించగలమని వివరించారు.వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంగీత నాద ధ్యానంతో పాటు అన్నమాచార్య, భక్త రామదాసు కీర్తనలు, ఆనందోబ్రహ్మ సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రాండ్ మాస్టర్ మన్యం హరిప్రసాద్ చే స్పిరిచ్యు వల్ రియాలిటీ షో నిర్వహించారు.శాకాహారమే అమృత ఆహారమన్నారు.భూమిపై ఎవరిచే ఏ జీవి హింసింపబడిన వాటి మరణవేదన మనకు శాపంగా మారుతుందని అన్నారు.వాటి కర్మలను మరో జన్మలో విధిగా అనుభవించాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ సాయి పిరమిడ్ ట్రస్ట్ కమిటీ అధ్యక్షులు తోట నాగమణి, ప్రధాన కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా విశ్వం, జాయింట్ సెక్రటరీ మానుపూరి దయాసాగర్, ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, కక్కిరేణి రవిచంద్ర, గౌరవాధ్యక్షులు కోటగిరి రాధాకృష్ణ, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యాం ప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్, తోట రమేష్, సవరాల సత్యనారాయణ, తోట సత్యనారాయణ కర్నాటి నాగేశ్వరరావు, వెంపటి నాగరాజు, సింగరకొండ శ్రవణ్ కుమార్, బొలిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో సాకారం కానున్న రైతుల దశాబ్దపు కల

**◆ధర్మారెడ్డి ,పిల్లాయిపల్లి కాల్వలకు 210.2 కోట్ల మంజూరు పట్ల హర్షం◆గతంలో 320 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే వేముల వీరేశందే◆ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు◆నిధుల మంజూరుతో ఉమ్మడి జిల్లాలో బీడు భూములు సాగులోకి◆హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు నాయకులు**

రామన్నపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి): ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం 2,10.2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించడం తో రైతుల దశాబ్దపు కల ప్రజాపాలన ప్రభుత్వంలో పూర్తికానుందని పిసిసి మాజీ కార్యదర్శి గోదాసు పృధ్వీరాజ్ అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను రాజుగా చూడాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. రైతుల బాధలను గుర్తించి గతంలో 350 కోట్లు, నేడు 210 .2కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత రైతు బాంధవుడు ఎమ్మెల్యే వేముల వీరేశం దే అన్నారు. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలకు నిధులు మంజూరు చేయించడంతో ఉమ్మడి జిల్లాలోని బీడు భూములు సాగులోకి రానున్నాయని తెలిపారు. కాలువల ఆధునీకరణ పనులు సంవత్సర కాలంలో పూర్తి అవుతాయని



వారు తెలిపారు. సాగునీటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇందుకోసం మూసీ ఆధారిత కాలువలకు నిధులు మంజూరు చేయడమే నిదర్శనం అన్నారు. ఈ నిధులతో కాలువల బెడ్ వెడల్పు పెంచడం, గైడ్వాల్స్ నిర్మాణం, భూసేకరణ చేపట్టనున్నట్లు వారు తెలిపారు. 50 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్న కాల్వ ఆకృతిని 208 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా కాల్వ ఆకృతిని పెంచనున్నారని తెలిపారు. దీంతో పాటు కల్వర్టుల నిర్మాణం , భూసేకరణకు రైతులకు డబ్బులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీంతో కొన్ని వందల గ్రామాలు వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయని అన్నారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నిరసన

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ సూచన మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్ మాట్లాడుతూ అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని అన్నారు.అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలగాని బాలు గౌడ్, డిసిసి కార్యదర్శులు రుద్రంగి రవి, నాగుల వాసు, మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్, చిరివెళ్ల శబరి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, పట్టణ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు నాని, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం



వెంకన్న,సాజిద్,జమండ్ల సత్యనారాయణ రెడ్డి,చెంచల నిఖిల్, రణబోతు సైదిరెడ్డి, నాగేల్లి అరుణ్, పిడమర్తి ఉపేందర్, ఇస్రార్ అహ్మద్, కసాని పాపయ్య, గౌస్, స్టాలిన్ ధర్మపురం,కొండూరు మహేష్, కత్తి వెంకన్న, వినయ్,అంతటి పాపయ్య, షాదం దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.